## భర్తతో గొడవపడి భార్య అదృశ్యం..

కాచిగూడ, మే 11: భర్తతో గొడవ పడి భార్య అదృశ్యమైంది. కాచిగూడ పోలీసుల వివరాల ప్రకారం.. కాచిగూడ హన్రస్ పెంటకు చెందిన రాఘవేంద్ర భార్య బాలా త్రిపుర సుందరి(24) భర్తతో గొడవపడి ఈనెల 9న ఇంట్లోనుంచి వెళ్లిపోయింది. రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ADMISSIONS OPEN FOR 2025-26
Last Date: 25th June 2025
JOB GUARANTEE
Courses offered in Audiology & Speech-Language Pathology
BASLP (4 Years Course)
Eligibility: Inter with Bi.P.C./M.P.C. with 50% Marks & for SC & ST 45% Marks
M.Sc. (SLP) (2 Years Course)
M.Sc. (Audiology)
Eligibility: BASLP/B.Sc. (ASLP) with 55% Marks & for SC & ST 50% Marks
B.Ed. Spl. Edn.(HI)
Eligibility: Any Degree with 50% Marks & for SC, ST, BC & PH 40% Marks
You may download the application form
www.helenkellersinstitute.in
Helen Keller's U.G. & P.G. College of Speech & Hearing
(Affiliated to Osmania University & Approved by R.C.I, New Delhi)
R.K. Puram, Secunderabad - 56.,
e-mail: hkirrdc@gmail.com
Ph: 9396662158 / 9014918093

# వలవేసి.. పెట్టుబడి పెట్టించి..!

**పార్ట్‌టైమ్ ఉద్యోగాలంటూ గాలం..**
**రివ్యూస్ రాస్తే డబ్బులు ఇస్తామంటూ ఆశ..**
**అధిక లాభాలంటూ .. రూ.55 లక్షలు టోకరా వేసిన సైబర్‌నేరగాళ్లు**

సిటీబ్యూరో, మే 11 (నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో సైబర్‌నేరగాళ్లు అందినకాడికి దోచేస్తున్నారు. అయితే.. చదువుకున్నవాళ్లే ఈ మోసాల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. గూగుల్ రివ్యూలు రాయాలంటూ ముందుగా వలవేసి ఆ తరువాత మీరు పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు సంపాదిస్తారంటూ ఆశ పెట్టి నట్టేట ముంచుతున్నారు. రాచకొండ సైబర్‌క్రైమ్‌లో ఒక్కరోజులో సైబర్‌నేరగాళ్లు రూ. 55 లక్షలు కాజేశారు.

**ఆయా సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి..**

- మల్కాజిగిరి, దయానందనగర్‌కు చెందిన ఓ వ్యాపారికి పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో ఒక మెసేజ్ వచ్చింది. ఆ తరువాత ఒక మహిళ తాను హెచ్‌ఆర్ మేనేజర్‌గా పనిచేస్తున్నానని, మా వద్ద పార్ట్‌టైమ్ ఉద్యోగాలున్నాయని, గూగుల్‌లో మేం చెప్పిన సంస్థలకు రివ్యూస్ రాసి దానిని స్క్రీన్ షాట్ తీసి పంపించాలని, ఒకో టాస్క్ రూ.50 ఇస్తామని.. ఇలా ఖచ్చితంగా 21 టాస్క్‌లు ఇస్తామంటూ నమ్మించారు. మొదట మూడు టాస్క్‌లు చేయించి అందుకు డబ్బులు పంపించిన సైబర్‌నేరగాళ్లు, మీరు పెట్టుబడి పెట్టి టాస్క్‌లు చేస్తే మంచి లాభాలుంటాయని, క్రిప్టో కరెన్సీపై ఇన్వెస్ట్ చేస్తే మంచి లాభాలంటూ నమ్మించారు. ఇలా మొదట రూ.5.7లక్షలు, తరువాత రూ.2.7 లక్షలు దఫ దఫాలుగా రూ.30.28 లక్షలు బాధితుడితో పెట్టుబడిగా పెట్టించి మోసం చేశారు.
- ఐటీ ఉద్యోగం చేసే సఫిల్‌గూడకు చెందిన బాధితుడి వాట్సప్‌కు పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో ఒక మెసేజ్ వచ్చింది. అందులో గూగుల్‌లో రెస్టారెంట్స్‌పై రివ్యూ రాయాలని సూచించారు. మొదట రూ. 150 బాధితుడికి పంపించిన సైబర్‌నేరగాళ్లు టెలిగ్రామ్ గ్రూప్‌లో అతని నంబర్ యాడ్ చేసి దానికి టాస్క్‌గ్రూప్ అని పేరుపెట్టారు. అందులో పార్ట్‌టైమ్‌లో టాస్క్‌లు ఎలా పూర్తి చేయాలని, డబ్బులు ఇన్వెస్ట్ చేస్తే అదనంగా డబ్బు సంపాదించడం ఎలా అనే అంశాలపై మెలుకులు నేర్పించి, బాధితుడి వద్ద నుంచి నెమ్మదిగా పెట్టుబడులు పెట్టించారు. మొదట తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టించి.. వాటికి లాభాలంటూ తిరిగి పంపించారు. ఆ తరువాత లక్షల్లో పెట్టుబడి పెట్టించి రూ. 9.01 లక్షలు నిండా ముంచేశారు.
- ప్రైవేట్ ఉద్యోగం చేసుకునే లింగోజిగూడకు చెందిన బాధితుడి వాట్సప్‌కు అమెరికాకు చెందిన విలియం సోనమ్ కంపెనీ ఉద్యోగాలు ఆఫర్ చేస్తుందంటూ ఒక మెసేజ్ వచ్చింది. ఉద్యోగం కావాలంటే లింక్ క్లిక్ చేసి వివరాలు పంపించాలని సూచించారు. బాధితుడు వివరాలు రిజిస్టర్ చేసి పంపించిన తరువాత తాము కంపెనీ నుంచి మాట్లాడుతున్నామని, మొదట మీరు కొంత పెట్టుబడి పెట్టి పరీక్షించుకోండంటూ సూచనలు చేశాడు. వారి మాటలు నమ్మిన బాధితుడు రూ.11వేలు పెట్టుబడి పెట్టడంతో 1200 లాభం వచ్చిందంటూ బాధితుడి ఖాతాకు పంపించారు. ఆ తరువాత వాళ్లపై నమ్మకం పెరగడంతో బాధితుడు దఫ దఫాలుగా రూ.16.60 లక్షలు పెట్టుబడి పెట్టాడు. స్క్రీన్‌పై రూ.28 లక్షల లాభం చూపిస్తున్నా వాటిని విత్‌డ్రా చేసుకోవాలంటే మరింత పెట్టుబడి పెట్టాలంటూ సూచనలు చేయడంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేపట్టారు.



## నడుస్తున్న కారులో మంటలు..

నడుస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. శంషాబాద్ పోలీసుల వివరాల ప్రకారం.. గద్వాలకు చెందిన ఉస్మాన్ ప్రస్తుతం ఎల్బీనగర్‌లో ఉంటూ టాటాజెట్(టీఎస్11యూబీ 7861 )కారును నడుపుతున్నాడు. ఆదివారం గచ్చిబౌలికి చెందిన ఇద్దరు ప్రయాణికులను తీసుకొని సమాత మూర్తి స్ఫూర్తి కేంద్రానికి వెళ్లి.. తిరిగి వస్తుండగా హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారిలో తొండుపల్లి సమీపంలోని బ్రిడ్జి వద్దకు రాగానే కారులో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. డ్రైవర్ ఉస్మాన్, ప్రయాణికులు కిందకు దిగారు. కారులో మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైయింది. **- శంషాబాద్ రూరల్**

## ఆ నోటీసుతో మాకు సంబంధం లేదు..

**ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు దురదృష్టకరం**
**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

సిటీబ్యూరో, మే 11 (నమస్తే తెలంగాణ): బాచుపల్లి ఎమ్మార్వో ఇచ్చిన నోటీసులతో తమకు సంబంధం లేదని, ప్రతీ కూల్చివేతను, నోటీసును హైడ్రాకు ఆపాదించడం సరికాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని, ఒక వైపు కలెక్టర్‌కు తెలియకుండానే ఎమ్మార్వో నోటీసులిచ్చారని ఈటల చెబుతూనే మరోవైపు హైడ్రాను దోషిగా చూపించడం సరికాదని రంగనాథ్ అన్నారు. బాచుపల్లిలో రెండు అపార్టుమెంట్లకు ఎమ్మార్వో నోటీసులిచ్చిన వైనంపై ఈటల చేసిన కామెంట్లను రంగనాథ్ ఒక ప్రకటనలో ఖండించారు. అసలు నోటీసుల విషయం గురించి తనకు కానీ, హైడ్రా అధికారులకు కానీ తెలియదన్నారు. ఇదే విషయాన్ని మేడ్చల్- మల్కాజిగిరి కలెక్టర్‌తో మాట్లాడి ఆ నోటీసులు ఎందుకు ఇచ్చారో ఎమ్మార్వోను అడగాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈటల మాటలు ప్రజలను తప్పుదోవ పట్టించేవిగా, అయోమయానికి గురిచేసేవిగా ఉన్నాయన్నారు. హైడ్రాపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉన్న సమయంలో ఈటల హైడ్రాపై ఆరోపణలు చేస్తూ ప్రతీ నోటీసును, ప్రతీ కూల్చివేతను హైడ్రాకు ఆపాదించడం సబబు కాదన్నారు. సచివాలయంలో ఈటల కలిసినప్పుడు హైడ్రా కార్యకలాపాలపై చర్చ వస్తే జూలై 2024 కంటే ముందు కట్టిన నివాసాల జోలికి హైడ్రా వెళ్లదని స్పష్టం చేశానని రంగనాథ్ తెలిపారు. హైడ్రాపై అనవసరమైన ఆరోపణలు చేసి అయోమయానికి గురిచేయొద్దని ఈటలను రంగనాథ్ కోరారు.

## కొంపల్లిలో వ్యక్తి దారుణ హత్య..



హత్యకు గురైన సిద్ధిక్ ( ఫైల్ )

కుత్బుల్లాపూర్, మే 11: కొంపల్లిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల పకారం... మేడ్చల్ ప్రాంతానికి చెందిన సయ్యద్ సిద్ధిక్ (35) కొంతకాలంగా వారాంతపు సంతలు జరిగే ప్రాంతాల్లో లైట్లు రెంట్‌కు ఇస్తూ జీవనం పొందుతున్నాడు. కాగా.. కొంపల్లిలోని సెంట్రల్ పార్క్‌లో ఆదివారం రాత్రి జరిగిన సంతలో లైట్లు ఇస్తున్న క్రమంలో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు కత్తులతో అతి దారుణంగా పొడిచి చంపారు. మృతుడితో పాత కక్షలు ఉన్న కారణంగా ఈ సంఘటన జరిగినట్లు సమాచారం. జనవాసంలో జరిగిన ఈ హత్యతో స్థానికులు ఒక్కసారిగా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సంఘటన స్థలాన్ని పేట్‌బషీరాబాద్ పోలీసులు, క్లూస్ టీమ్ సందర్శించి మృతదేహన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## వాహనం ఢీకొని వ్యక్తి ..

మెహిదీపట్నం: మే 11 : గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆసిఫ్ నగర్- జిర్రా రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ బా ర్ అండ్ రెస్టారెంట్ సమీపంలో శనివారం రాత్రి జమీల్(28) తాగిన మత్తులో పుట్ పాత్ పై పడి ఉండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి పోయింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలో మృతి చెందాడు. ఆదివారం ఉస్మానియాలో మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## ఉరి వేసుకొని వృద్ధుడు..

మెహిదీపట్నం, మే 11: అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగు చూసింది. పోలీసుల వివరాల ప్రకారం... ఆసిఫ్ నగర్ ఫీల్ ఖానా జెండా సమీపంలో నివసించే మొహమ్మద్ రెమ జాన్(60) శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం తెల్లవారుజామున భార్య గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## నీటి సంపులో పడి వ్యక్తి మృతి

జీడిమెట్ల, మే 11 : ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం....కామారెడ్డి జిల్లా, నాగిరెడ్డిపేట మండలం, అచ్చాయిపల్లి గ్రామానికి చెందిన బెస్త యాదయ్య, బుజ్జమణి దంపతులు.. గత 20 రోజుల క్రితం నగరానికి వలస వచ్చి కుత్బుల్లాపూర్‌లోని పద్మానగర్ ఫేజ్-2లో నివాసం ఉంటున్నారు. యాదయ్య.. సురేశ్ అనే బిల్డర్ వద్ద ప్రసూననగర్‌లో కొత్తగా కడుతున్న బిల్డింగ్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 9న మధ్యాహ్నం నీళ్లు కొట్టడానికి వచ్చి ప్రమాదవశాత్తులో సంపులో పడిపోయాడు. అయితే యాదయ్య కనబడడంలేదని సురేశ్.. అతని అల్లుడు రాముకు ఫోన్‌చేసి చెప్పాడు. బుజ్జిమణి శనివారం సాయంత్రం 7 గంటల సమయంలో ఊరి నుంచి వచ్చి భర్త కోసం వెతికినా కనపడలేదు. అయితే నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ వద్ద ఉన్న సంపు పక్కన యాదయ్యకు సంబంధించిన బట్టలు, చెప్పులు కనిపించాయి. వెంటనే సంపులో చూడగా నీటిపై తేలుతూ కనిపించాడు. బిల్డర్ సురేశ్.. నీటి సంపు మూసి వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తన భర్త నీటి సంపులో పడి మృతి చెందాడని మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఫోన్ మాట్లాడుతూ లిఫ్ట్ గుంతలో పడి..

కుత్బుల్లాపూర్, మే11: నిర్మాణ దశలో ఉన్న బహుళ అంతస్తుల నిర్మాణ ప్రాంగణంలో పని చేస్తున్న కార్మికుడు.. మొదటి అంతస్తులో ఫోన్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో పడి మృతి చెందాడు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రానికి చెందిన దేవరాజ్ భద్ర (20) గత కొన్ని నెలల కిందట నగరానికి వలస వచ్చి కుత్బుల్లాపూర్ దూలపల్లిలో నిర్మాణ దశలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో కూలీ పనులు చేసుకుంటూ అందులోనే ఉంటున్నాడు. కాగా శనివారం రాత్రి భవనం మొదటి అంతస్తులో ఫోన్ మాట్లాడుతుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో కాలు జారి పడ్డాడు. తోటి కార్మికులు ఉదయం లేచి చూసే సరికి లిఫ్ట్ గుంతలో మృతి చెంది దర్శనమిచ్చాడు. పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

## ఉండేందుకు ఫ్లాట్ ఇస్తే కబ్జా..

బంజారాహిల్స్,మే 11: కొన్నాళ్లపాటు ఉంటానంటే ఫ్లాట్‌ను ఇస్తే దాన్ని కబ్జాచేసేందుకు యత్నించిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబాయిలో వైద్యురాలిగా పనిచేస్తున్న డా. సౌమ్యా మజహర్‌కు బంజారాహిల్స్ రోడ్ నం.9లో మహమూద్ హబీబ్ అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్ ఉంది. గత కొన్నేళ్లుగా తన సోదరి లుబ్నా మజహర్, ఆమె కొడుకు(15) ఉండేందుకు ఫ్లాట్ ఇచ్చింది. కాగా.. ఇటీవల లుబ్నా మృతి చెందడంతో ఆమె కొడుకు అమ్మమ్మవద్ద ఉంటున్నాడు. అప్పటినుంచి ఈ ఫ్లాట్ రక్షణ బాధ్యతలను డా.సౌమ్యా మజహర్ తన సోదరుడు మహ్మద్ యాసిన్ షరీఫ్‌కు అప్పగించడంతో పాటు జీపీఏ చేసింది. కాగా.. లుబ్నా మజహర్ భర్త షకీబ్ మహమూద్ గత ఏడాది జూలైలో దౌర్జన్యంగా ఫ్లాట్ వద్దకు వచ్చి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించాడు. అప్పటినుంచి ఫ్లాట్‌లో ఉంటూ ఎవరినీ రానివ్వడం లేదు. ఈ మేరకు సమాచారం అందుకున్న మహ్మద్ యాసిన్ షరీఫ్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మద్యం తాగి 272 మంది పట్టుబడ్డారు..

సిటీబ్యూరో, మే 11 (నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 238మంది వాహనదారులను సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. పట్టుబడిన 272మంది వాహనదారుల్లో 189మంది ద్విచక్రవాహనదారులే ఉండటం గమనార్హం. కాగా 12మంది త్రి చక్రవాహనదారులు, 66మంది నాలుగు చక్రాల వాహనదారులు, ఐదుమంది భారీ వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో బీఏసీ రేంజింగ్ 35ఎంజీ/100ఎంఎల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్ మధ్యన 245మందికి, 200ఎంజీ/100ఎంఎల్ నుంచి 300ఎంజీ/100ఎంఎల్ మధ్య 18 మందికి, 301ఎంజీ/100ఎంఎల్ నుంచి 500ఎంజీ/100ఎంఎల్ మధ్య 9మందికి బీఏసీ రేంజ్ ఉన్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# చిక్కని దొంగ..?

**దేశ సరిహద్దులు దాటేశాడా..?**
**ఠాణా నుంచి రెండు సార్లు పరార్**
**నేపాల్‌లో నక్కి ఉంటాడని అనుమానిస్తున్న పోలీసులు**

వెంగళరావునగర్, మే 11 : ఆ నేపాల్ దొంగ పోలీసులకు చిక్కినా మస్కా కొట్టి మాయం అవుతాడు.. పోలీసుల కస్టడీ నుంచి కళ్లుగప్పి తప్పించుకుంటాడు.. అలా రెండు సార్లు చిక్కినట్టే చిక్కి పరారయ్యాడు.. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పోలీసులు అతని జాడను గుర్తించలేకపోయారు. నిందితుడు దేశ సరిహద్దులు దాటేసి ఉంటాడని భావిస్తున్నారు. మధురానగర్ పోలీస్‌స్టేషన్ నుంచి పోలీసులకు మస్కా కొట్టి ఆ దొంగ రెండుసార్లు పారిపోయాడు. ఇది పోలీసుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. గతేడాది ఆగస్టులో యాదగిరి నగర్ బస్తీలోని ఇళ్లలోని నల్లా ట్యాపులు చోరీచేసే దొంగపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పదే పదే ఇండ్లలో నల్లాలు చోరీకి గురవుతుండడంతో బస్తీవాసులే దొంగను ఎలాగైనా పట్టాలని దృఢ సంకల్పంతో ఇళ్లల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. దొంగ ఓ ఇంట్లోకి జొరబడి వాటర్ ట్యాపులు కాజేసి ఉడాయించడం సీసీ కెమెరాల్లో రికార్డయింది. దొంగ చోరీ చేసే వీడియోను బస్తీవాసుల వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. బస్తీవాసులంతా చైతన్యవంతులై అప్రమత్తంగా ఉండి గతేడాది ఆగస్టు ఒకటో తేదీన నేపాల్‌కు చెందిన దొంగ వికాస్‌ను పట్టుకుని దేహశుద్ధి చేసి మధురానగర్ పోలీసులకు అప్పగించారు. పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల కళ్లు గప్పి నిందితుడు వికాస్ పరారయ్యాడు. అయితే కొద్ది రోజులకే ఓ కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అతన్ని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని మధురానగర్ పోలీసులకు అప్పగించారు. ఠాణానుంచి ఆ దొంగ మరోసారి పారిపోయాడు. ఇప్పటికే అతనిపై మధురానగర్ ఠాణాలో పలు కేసులు నమోదయ్యాయి.



నిందితుడు వికాస్(పాత చిత్రం)

9 నెలలు గడిచినా ఆ నిందితుడ్ని పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు. చోరీ కేసు నిందితుడు వికాస్ ఎప్పుడో దేశ సరిహద్దులు దాటి తన దేశమైన నేపాల్‌కు వెళ్లి అక్కడే నక్కి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి నిందితుడ్ని పట్టుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## హోటల్‌లో 70 వేల నగదు తస్కరణ

కేపీహెచ్‌బీ కాలనీ, మే 11: ఓ హోటల్‌లో సీసీ కెమెరాలను తొలగించిన గుర్తుతెలియని వ్యక్తులు...నగదును తస్కరించారు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్‌స్టాప్ సమీపంలోని సీరం ధనరాజ్ గుప్తా అనే వ్యక్తి కోమలి పేరుతో హోటల్ నడుపుతున్నాడు. శనివారం రాత్రి హోటల్‌కు సంబంధించిన డబ్బులను లాకర్‌లో భద్రపరిచి ఇంటికి వెళ్లాడు. తిరిగి ఉదయం వచ్చేసరికి లాకర్లో దాచిన రూ.70వేల నగదు మాయమైంది. అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హోటల్‌లోకి ప్రవేశించి..సీసీ కెమెరాల వ్యవస్థను తొలగించి..డబ్బులు కాజేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 51 మందికి జైలు

సిటీబ్యూరో, మే 11(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సిటీ కమిషనరేట్ పరిధిలో వారంరోజుల వ్యవధిలో డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో 51 మంది జైలుకు వెళ్లినట్లు ట్రాఫిక్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈనెల 3 నుంచి 9 వరకు 1039 కేసులు నమోదయ్యాయని, ఇందులో 762 మంది 40 సంవత్సరాలలోపు ఉన్నారని, మొత్తం కేసుల్లో 890 టూవీలర్ నడుపుతున్నవారే ఉన్నారని పేర్కొన్నారు. ఈ వారం రోజుల్లో ముగ్గురు మహిళలు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని, బీఏసీ కౌంట్ 200కు పైగా వచ్చిన వారు 54 మంది ఉన్నారని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## తల్లి, పిల్లలు అదృశ్యం



అబిడ్స్, మే 11: ఉద్యోగం నిమిత్తం తను వేరే ఊరికి వెళ్లి వచ్చేసరికి భార్య పిల్లలు కనిపించకుండా పోయారంటూ ఓ వ్యక్తి అబిడ్స్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇంకోటి న్యూ ఎమ్మెల్యే కాలనీ లో బానోతు మల్లేశ్ భార్య సరోజ (32), కుమారులు అక్షిత్(12), జై(8)లతో కలిసి నివసిస్తున్నాడు. మల్లేశ్ మాజీ సీఎం పీఆర్‌ఓ విజయ వద్ద కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల నాలుగో తేదీన తన డ్రైవర్ ఉద్యోగం కోసం వరంగల్ వెళ్లాడు. 7న తిరి గి ఇంటికి వచ్చేసరికి భార్యాపిల్లలు కనిపించలేదు. అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో అబిడ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు.

## గొడవపడి భార్య పుట్టింటికి వెళ్లిందని..

దుండిగల్, మే 11: తనతో గొడవపడి భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం... నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన తిప్పరాజు రవి (26).. తన భార్యతో కలిసి బౌరంపేటలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నాడు. డ్రైవర్‌గా పని చేస్తూ ఉపాధిని పొందుతున్నాడు. అయితే శనివారం సాయంత్రం రవితో భార్య గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రవి.. రాత్రి మద్యం సేవించి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఆదివారం మధ్యాహ్నం కావస్తున్నప్పటికీ రవి బయటకు రాకపోవడంతో ఇరుగుపొరుగువారు పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని తలుపును బద్దలు కొట్టి చూడగా రవి ఉరికి వేలాడుతూ కనిపించాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

# అనుమతి లేకుండా మద్యం వినియోగం..

- **ఫంక్షన్‌హాల్‌పై డీటీఎఫ్ పోలీసుల దాడులు**
- **రూ.4లక్షల నాన్ డ్యూటీపెయిడ్ లిక్కర్ పట్టివేత**



సిటీబ్యూరో, మే 11 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన మద్యాన్ని వినియోగించడమే కాకుండా ఆబ్కారీ అనుమతి లేకుండా విందులో పెద్ద ఎత్తున మద్యం వినియోగించిన ఒక ఫంక్షన్‌హాల్‌పై శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు దాడులు జరిపారు. ఈదాడుల్లో రూ.4లక్షల విలువ చేసే 64ఎన్‌డీపీఎల్ మద్యం సీసాలు, 3డ్యూటీపెయిడ్ మద్యం సీసాలు, కార్టన్ బీర్ సీసాలను సీజ్ చేశారు. డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కథనం ప్రకారం...మొయినాబాద్‌లోని గోలమారి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఒక విందులో నిర్వాహకులు ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా పెద్ద ఎత్తున మద్యం అతిథులకు సరఫరా చేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఆబ్కారీ డీటీఎఫ్ బృందం సదరు ఫంక్షన్‌హాల్‌పై దాడులు జరపగా నిర్వాహకులు అనుమతి తీసుకోకపోవడమే కాకుండా అక్కడ వినియోగిస్తున్న మద్యం కూడా ఇతర రాష్ట్రాలకు చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌గా తేలింది. దీంతో డీటీఎఫ్ పోలీసులు ఢిల్లీకి చెందిన 60 బ్లాక్ లేబుల్ మద్యం బాటిళ్లు, గోవాకు చెందిన 4 బాటిళ్లు, తెలంగాణకు చెందిన 3 లిక్కర్లు బాటిళ్లు, 12 బీర్ బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. అంతేకాకుండా నాన్‌డ్యూటీపెయిడ్ మద్యం వినియోగించిన వ్యక్తితో పాటు ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి లైసెన్స్ లేకుండానే ఫంక్షన్‌హాల్‌లో మద్యం వినియోగానికి అనుమతి ఇచ్చిన ఫంక్షన్‌హాల్ నిర్వాహకుడిపై కూడా కేసు నమోదు చేసినట్లు శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ తెలిపారు. ఈదాడుల్లో డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్‌తో పాటు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది గణేశ్, మల్లేశ్, నెహ్రూ, సాయి శంకర్, శేఖర్ పాల్గొన్నారు.

## నగరంలో ఆబ్కారీ దాడులు

**హషీష్ ఆయిల్, గంజాయి పట్టివేత**



సిటీబ్యూరో, మే 11 (నమస్తే తెలంగాణ): హషీష్ ఆయిల్ విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరిని ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గాజులరామారంలోని మహాదేవపురం కాలనీకి చెందిన సుభాశ్, మేడ్చల్ -మల్కాజిగిరికి చెందిన రామచంద్రరాజులు కుత్బుల్లాపూర్, అయోధ్యనగర్‌లో హషీష్ ఆయిల్ అమ్మకాలు జరుపుతున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు హషీష్ ఆయిల్ విక్రయిస్తున్న వారిద్దరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.3లక్షల విలువ చేసే 300గ్రాముల ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న రాజుతో పాటు కనకతాళ సుభాశ్, నవీన్‌రాజులపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి తెలిపారు. కాగా మరో కేసులో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ధూల్‌పేటకు చెందిన అర్జున్‌సింగ్‌ను అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి 1.212కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

OLD AGE HOME
★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: అమరనాథ్ + నవదేవి యాత్ర 28 జూన్, ఖామాఖ్య 6 జూన్, కర్ణాటక 21 జూన్, Ac రైలు, వాహనము, రూములు, భోజనములతో @ 9676637578. NT-325311

PLOT FOR SALE
★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360
★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315
★100 Sq.yards 1,95,000 Near Siddipet 97K Registration. 120 Sq.yards 6 Lakhs Near Airport Shadnagar, 2BHK 47 Lakhs, 1 Acre 1 CR 50 Lakhs. 8978181683. NT-330891
★Vijayawada Highway Facing Venture just 22 Km form LB Nagar & Rachakonda Fort City Venture just 35 Km from LB Nagar @ Rs. 8,955/- per Sq.Yd. Call for Details: 9553147826. NT-336365
★13,499/- కే గ॥ HMDA అప్రూవ్డ్ కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కలెక్టరేట్ TCS ఏరోస్పేస్ దగ్గరలో న్యూ వెంచర్‌లో ప్లాట్లు Bank లోన్ avail. 8309376230. NT-343023

LAND FOR SALE
★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు). షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792. NT-336494

HOUSE FOR SALE
★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

FLAT FOR SALE
★2 Bed Room Flat for Sale immediately for Sale 2 Bed Room well full Furnished Flat, 2 Bed Room, Hall, Kichen Flat for Sale, 1312 Sft., North Facing at Vista Castle, NJR & KLR Nagar, Medchal Village, Hyderabad. No Loan, Clear Property, Contact: Nalin Mehta: 9347584510. NT-343025

WANTED
★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883. NT-325306

CHANGE OF NAME
★I, KALLALA TIRUPATI REDDY S/o KALLALA NARSIMHA REDDY LATE ADRESS: H.No. 1-119 AND 120, Flat No-304, MODERN HOMES, Satyanarayana puram, CHAITANYAPURI, R.R. Dist-500060, Changed my name as KALLALA THIRUPATHI REDDY NT-RAMCHANDER]

LOST
★I, SHIKHA SUMAN, W/o. AMAR KUMAR SINGH, R/o, F.No. 401, Hivison Srene, Parimala Nagar, ECIL, Kapra Mandal, Medchal-Malkajgiri District - 500062. Telangana.I have loss my ORIGINAL PASS PORT Port No. J0225763.That the PASS PORT, has been lost while travelling.if any found please Call: 8978214996 NT-325325
★I, RAIBILLI BALAKRISHNA S/o Raibilli Dalaiah R/o. H.No.: 1-2-410/3/302, Gaganmahal, Police Outpost, Domalguda, Himayatnagar, Hyderabad - 500029. Lost my Original Sale Deed Bearing Document No: 15929/2024 Registered at SRO Gandipet. That on 08th March 2025, While Travelling from Manikonda to Narsingi Circle. If anybody found please Cont: 9849186249. NT-343027]

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
: 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, : 9182777808
: 9182777126
B.N.రెడ్డి నగర్, : 9182777204
కూకట్‌పల్లి, : 9182777205